జగన్ మళ్లీ సీఎం కావాలి

- రాష్ట్ర భవిష్యత్తు కోసం గెలిపించాలి
- జగ్గంపేట వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం


గండేపల్లి మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న జగ్గంపేట వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోట నరసింహం

గండేపల్లి: రాష్ట్ర భవిష్యత్తు మరింత బాగుండాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని జగ్గంపేట వైఎస్సార్ సీపీ అభ్యర్థి తోట నరసింహం అన్నారు. గండేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఆయన మంగళవారం ప్రచారం రథంపై పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేసినది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం పాటు పడింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలో కూటమికి అధికారమిస్తే కుమ్ములాటలు తప్ప పేదల ప్రజల కోసం పట్టించుకోరని, విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా జగ్గంపేట నియోజకవర్గానికి చేసిన మేలును, అభివృద్ధిని ఆయన వివరించారు. నేడు మెట్ట సస్యశ్యామలంగా పంటలు పండుతున్నాయంటే అది కేవలం దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఇచ్చిన పుష్కర ఎత్తిపోతల పథకం కారణమన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే మెట్ట ప్రాంతానికి మరిన్ని సాగునీటి వనరులు వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తనకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గండేపల్లి మండలంలోని కె.నాయకంపల్లి, సూరంపాలెం, రామేశ్వరంపేట, ఎర్రంపాలెం, యల్లమల్లి తదితర గ్రామాల్లో ఆయన ప్రచారం సాగించారు. ఆయన వెంట గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ రామకుర్తి మూర్తి, పి.నాయకంపల్లి జేసీఎస్ గ్రామ కన్వీనర్ మలిరెడ్డి పాపారావు, పార్టీ నేతలు గొల్లేపల్లి రవి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

జగనన్నను మళ్లీ సీఎం చేయండి


శృంగవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జానకీదేవి తదితరులు

రౌతులపూడి: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్ సీపీ మహిళా నేత పర్వత జానకీదేవి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని శృంగవరంలో మంగళవారం పార్టీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావును ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. నూటికి నూరుశాతం మేనిఫెస్టోను అమలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేస్తేనే పథకాలు కొనసాగుతాయన్నారు. మోసపూరిత హామీలిచ్చి ప్రజలను మభ్యపెట్టే నాయకులను నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏసుబాబు, ఎంపీటీసీ గాది రాజబాబు, పార్టీ యువనేత పర్వత వివేక్, నాయకులు యామన సురేష్‌బాబు, అడపా మురళీ, ఎం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలపై అవగాహన

జగ్గంపేట: ప్రధాన ఎన్నికల పరిశీలకుడు రాజేష్ జోగ్‌పాల్ జగ్గంపేట ఎన్నికల కార్యాలయంలో మంగళవారం పార్టీ అభ్యర్థులు, ముఖ్య నేతలకు ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అభ్యర్థులు పాటించవలసిన నియమ నిబంధనలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు తదితర అంశాలపై సమావేశంలో వివరించారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎన్నికల అధికారి శ్రీనివాసరావు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

ఘనంగా గంగాలమ్మ గావు తీర్థం


గంగాలమ్మ తల్లి గావును దర్శించుకుంటున్న వరుపుల సూరిబాబు తదితరులు

శంఖవరం: జి.కొత్తపల్లిలో గంగాలమ్మ తల్లి గావు సంబరాన్ని మంగళవారం ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించింది. భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలను సమర్పించారు. తప్పెటగుళ్లు, సువ్వారాట వంటి ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదానం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు తనయుడు సూరిబాబు, ఎంపీపీ పర్వత రాజబాబు, పర్వత జానకీదేవి, సర్పంచ్ ఈగల విజయదుర్గ, మాజీ జెడ్పీటీసీ ఈగల అప్పారావు, గుమ్మిడి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాపరమేశ్వరి వార్షికోత్సవం


పూజా కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నేతలు

కోటనందూరు: కేతు చిన్నయ్యపాలెంలో దుర్గాపరమేశ్వరి అమ్మవారి 8వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, లోవ దేవస్థానం మాజీ చైర్మన్ లాలం బాబ్జీ ఆధ్వర్యంలో వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, నాయకుడు యనమల కృష్ణుడు, ఎంపీపీ లగుడు శ్రీనివాసు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. లోవ దేవస్థానం మాజీ చైర్మన్ బొంగు ఉమారావు, పార్టీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబు, కోఆప్షన్ మెంబర్ జిగటాల కోటసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గాజు గ్లాస్ గుర్తు లేకుండా పోటీ చేయండి

జగ్గంపేట: జగ్గంపేటలో ఇండిపెండెంట్ అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్రకు గాజు గ్లాస్ గుర్తు రావడంలో వైఎస్సార్ సీపీ నేతల కృషి ఉందని, గాజు గ్లాస్ గుర్తు లేకుండా సూర్యచంద్ర పోటీ చేయాలని జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు సవాల్ విసిరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తుమ్మల బాబు మాట్లాడారు. ప్రధానంగా గాజు గ్లాస్ గుర్తు ఇండిపెండెంట్ అభ్యర్థులకు కేటాయించడం, పవన్‌పై కాపు ఉద్యమ నేత ముద్రగడ చేసిన వ్యాఖ్యలపై ఆయన విమర్శలు చేశారు.

కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం

రౌతులపూడి: ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఎం.ఎం పల్లంరాజు, మేడికొండ సత్యనారాయణ మంగళవారం రౌతులపూడిలో రోడ్‌షో నిర్వహించారు. కాంగ్రెస్ మహిళా నేత బి.లత, ఇంటి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ఇంటింటా సంక్షేమం

- తోట నరసింహం కుమార్తె ప్రసూన, కోడలు శ్రీనిధి
- గోకవరంలో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

గోకవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే ఇంటింటికీ సంక్షేమం సాధ్యమని పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం కుమార్తె ప్రసూన, కోడలు శ్రీనిధి అన్నారు. మండలంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. గోకవరం, అచ్యుతాపురం, వీరలంకపల్లి గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఉదయం గోకవరంలో అచ్చియ్యపేట తదితర ప్రాంతాల్లో ప్రసూన, శ్రీనిధి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. ఓటర్లను ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలు వారికి బ్రహ్మరథం పట్టారు. మధ్యాహ్నం అచ్యుతాపురం, వీరలంకపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో ఓటర్లు వైఎస్సార్ సీపీకి మద్దతు పలుకుతూ, పార్టీ శ్రేణులకు స్వాగతం పలికారు. ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి, గత ఐదేళ్లుగా అన్ని వర్గాల ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తోట నరసింహాన్ని జగ్గంపేట ఎమ్మెల్యేగా, చలమలశెట్టి సునీల్‌ని కాకినాడ ఎంపీగా గెలిపించి, తద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి, పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, నాయకులు సుంకర వీరబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, తూర్పుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మల చిన్నబ్బు, నాయకులు అక్షింతల రాజా, సుంకర వెంకటరమణ, తుమ్మల శివాజీ, షేక్ మదీనా, తోలేటి రాంప్రసాద్, నరాలశెట్టి నర్శయ్య, కొలిపాకుల ప్రకాష్, అచ్యుతాపురం సర్పంచ్ బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.


గోకవరంలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రసూన, శ్రీనిధి

వైఎస్సార్ సీపీకే మళ్లీ పట్టం కట్టండి

- సోమవరంలో తోట రాంజీ ఎన్నికల ప్రచారం


సోమవరంలో ఎన్నికల ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్న తోట రాంజీ

కిర్లంపూడి: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా సీఎంగా గెలిపించుకోవాలని వైఎస్సార్ సీపీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం తనయుడు తోట రాంజీ అన్నారు. సోమవరం గ్రామంలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లిన రాంజీకి స్థానిక మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జగ్గంపేట నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు జగ్గంపేట ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తోట నరసింహంను, కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌ఛార్జి తోట బాబ్జీ, మండల సచివాలయాల కన్వీనర్ జోకా శ్రీను, అడబాల నాగు, కడిమి రమేష్, మచ్చా శ్రీను, గాబు చక్రరావు, బల్ల శివ, మలిరెడ్డి శ్రీను, పాము సూరిబాబు, తోట అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

చలమలశెట్టి సునీల్‌కు మహాస్వామి ఆశీస్సులు


తపోవనం మహాస్వామి ఆశీస్సులు అందుకుంటున్న చలమలశెట్టి సునీల్

తుని రూరల్: తుని మండలం కుమ్మరిలోవలోని సచ్చిదానంద తపోవనం ఆశ్రమంలో పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామిని వైఎస్సార్ సీపీ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ కలుసుకుని, ఆశీస్సులు పొందారు. మంగళవారం తపోవనం వచ్చిన సునీల్ ఆశ్రమంలో రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి సరస్వతీ మహాస్వామిని కలుసుకున్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ యనమల కృష్ణుడు, లోవ దేవస్థానం మాజీ చైర్మన్లు పోల్నాటి శేషగిరిరావు, లాలం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసు బలగాల కవాతు


ధర్మవరంలో కవాతు నిర్వహిస్తున్న బలగాలు

ప్రత్తిపాడు/ప్రత్తిపాడు రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో మంగళవారం సాయంత్రం సాయుధ పోలీసులు కవాతు నిర్వహించారు. మండలంలోని చినశంకర్లపూడి, ధర్మవరం గ్రామాల్లో స్థానిక పోలీసులతో పాటు, భారీ ఎత్తున సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ బలగాలు కవాతు చేపట్టాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో సీఐ శేఖర్‌బాబు మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. పోలింగ్ నిర్వహణకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై ఎం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో నిలవాలి

- రాచపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు ప్రచారం


రాచపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వరుపుల సుబ్బారావు

ప్రత్తిపాడు రూరల్: ప్రతిపక్షాలన్నీ ఒక్కటై ప్రజల గుండెల్లో గుడికట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించేందుకు కుటిల రాజకీయాలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలోని రాచపల్లిలో మంగళవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ సీఎం విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. ప్రజలకు ఏం చేయగలమో, ఎంత మంచి చేయొచ్చో అదే చెప్పారన్నారు. నవరత్న పథకాలను మరింత మెరుగుపరిచి మేనిఫెస్టోలో పొందుపరిచారన్నారు. టీడీపీ అమలు కాని బూటకపు హామీలిచ్చి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు టీడీపీ మేనిఫెస్టోను నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బెహరా దొరబాబు, మండల కన్వీనర్ రామిశెట్టి బులిరామకృష్ణ, వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను (బంకు శ్రీను), సర్పంచ్ సారిపల్లి సారిపల్లి లోవలక్ష్మీ గంగరాజు, జక్కా త్రిమూర్తులు, ఒమ్మి రమణ, మద్రోతు బాబ్జి, కోన గోవింద్, చింతలపల్లి చంటి, గొర్ల రాంబాబు, సొసైటీ చైర్మన్ కొప్పన గంగరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించాలి

- వరుపుల భార్య వెంకటలక్ష్మి ప్రచారం

అన్నవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటేసి ఘన విజయం అందించాలని ప్రత్తిపాడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు భార్య వెంకటలక్ష్మి కోరారు. మంగళవారం సాయంత్రం ఆమె అన్నవరంలో పార్టీ శ్రేణులతో కలిసి 13, 14 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావును గెలిపించాలని కోరారు. సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్‌రాజా, ఎంపీటీసీ దదాల సతీష్, నాయకులు సరమర్ల మధుబాబు, కొరుప్రోలు గణేష్, పసుపులేటి నారాయణరావు, కొండపల్లి అప్పారావు, బలువు రాంబాబు, ఆశిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి

- వరుపుల కుమార్తె రాజ్యలక్ష్మి

ఏలేశ్వరం: ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు కుమార్తె రాజ్యలక్ష్మి కోరారు. పెద్దనాపల్లి గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పేద ప్రజలకు మేలు జరగాలంటే వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రావాలన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వరుపుల సుబ్బారావు, చలమలశెట్టి సునీల్‌కు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న వరుపుల వెంకటలక్ష్మి


పెద్దనాపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాజ్యలక్ష్మి

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

- మంత్రి రాజా తనయుడు శంకర్ మల్లిక్

తుని: ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్ మల్లిక్ కోరారు. మంగళవారం స్థానిక 22వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. తుని పట్టణాభివృద్ధికి మంత్రి రాజా చేసిన కృషిని గుర్తించి, ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలను నమ్మవద్దన్నారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, జేసీఎస్ కన్వీనర్ పామర్తి మహేష్, తుని వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అన్నవరం శ్రీను, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎస్.అన్నవరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న లక్ష్మీచైతన్య

నేడు శంకర్ మల్లిక్ ప్రచారం

కోటనందూరు: మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్‌మల్లిక్ బుధవారం అల్లిపూడి గ్రామంలో పర్యటిస్తారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబు మంగళవారం తెలిపారు. అల్లిపూడిలో సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు.

సీఎం జగన్‌ను గెలిపించుకుందాం

తుని రూరల్: మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవడానికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని మంత్రి దాడిశెట్టి రాజా సతీమణి దాడిశెట్టి లక్ష్మీచైతన్య కోరారు. మంగళవారం తుని మండలం ఎస్.అన్నవరంలో ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు కుసనం పూర్ణిమాశాంతి, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వంగలపూడి శ్రీనివాసరావు, నాయకులు కుసనం దొరబాబు, వంగలపూడి మహేష్, వంగలపూడి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.


తుని 22వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న దాడిశెట్టి శంకర్ మల్లిక్

సునీల్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జగ్గంపేట: కాకినాడ పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ గెలుపునకు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన భార్య బిందు పార్టీ నేతలను కోరారు. మంగళవారం జగ్గంపేట వచ్చిన ఆమె పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, ఆయన భార్య, జగ్గంపేట జెడ్పీటీసీ సభ్యురాలు ఒమ్మి బిందుమాధవిని వారి స్వగృహంలో కలిశారు. తన భర్త సునీల్ గెలుపునకు పార్టీ కేడర్ అంతా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అక్కడున్న నేతలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోతో పాటు, తన భర్త సునీల్ కాకినాడ పార్లమెంట్ అభివృద్ధికి రూ.430 కోట్లతో ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కోరారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి సునీల్ కృషి చేస్తున్నట్టు ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమెను రఘురాం దంపతులు సత్కరించారు. ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజ్, నాయకులు తోట గౌరి, రెడ్డి భాను, నీలపల్లి అప్పారావు, దత్తి శ్రీను, వి.ప్రసాద్, కుమారస్వామి పాల్గొన్నారు.


జగ్గంపేటలో పార్టీ నాయకులతో చలమలశెట్టి సునీల్ భార్య బిందు

వైఎస్సార్ సీపీ యూత్ నేత చంద్రశేఖర్‌కు సత్కారం


చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల, ఎమ్మెల్సీ అనంతబాబు

ఏలేశ్వరం: వైఎస్సార్ సీపీ యూత్ జిల్లా కార్యదర్శి మేడిబోయిన చంద్రశేఖర్‌ను పట్టణంలో మంగళవారం సత్కరించారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన ఆయన వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు చంద్రశేఖర్‌ను సత్కరించారు. వరుపుల మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. జెడ్పీటీసీ బెహరా రాజేశ్వరి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బెహరా దొరబాబు, బండారు మూర్తి, మదినే నూకరాజు, గానాల గంగాధర్, ఆచంట చినసత్తిబాబు, పెదసత్యనారాయణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక


వైఎస్సార్ సీపీలో చేరిన వారితో అభ్యర్థులు సునీల్, వరుపుల, ఎమ్మెల్సీ అనంతబాబు


టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులతో యనమల కృష్ణుడు

ఏలేశ్వరం: ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడికి చెందిన బీసీ నేత ఏపూరి శ్రీను వైఎస్సార్ సీపీలో చేరారు. ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ సమక్షంలో సోమవారం రాత్రి పార్టీలో చేరారు. అలాగే ఏలేశ్వరం నగర పంచాయతీ మాజీ చైర్‌పర్సన్ కొప్పాడ పార్వతి వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పైల సుభాష్‌చంద్రబోస్, బదిరెడ్డి గోవిందు, సామంతుల సూర్యకుమార్, శిడగం వెంకటేశ్వరరావు, తొండారపు రాంబాబు, పైల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుని: ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా నాయకత్వానికి ఆకర్షితులై పలువురు వైఎస్సార్ సీపీలో చేరారని పార్టీ నాయకుడు యనమల కృష్ణుడు తెలిపారు. మంగళవారం తన నివాసంలో తుని మండలం ఎన్ఎస్‌వీ నగరానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు బొట్టా వెంకటరమణ, ఎం.కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, తొండంగి మండలం వి.పంపాదిపేటకు చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి యనమల కృష్ణుడు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరినట్టు వారు తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, తుని అసెంబ్లీ అభ్యర్థి దాడిశెట్టి రాజా విజయం కోసం పని చేస్తామన్నారు. టీడీపీ మోసపూరిత విధానాలకు విరక్తి చెంది వైఎస్సార్ సీపీలో చేరడం అభినందనీయమని యనమల కృష్ణుడు చెప్పారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ పటిష్టంగా నిర్వహించాలి


ప్రత్తిపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థులతో సమావేశమైన రాజేష్ జోగ్‌పాల్

ప్రత్తిపాడు: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పటిష్టంగా నిర్వహించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ శ్రీనివాసరావు అన్నారు. శిక్షణ సద్వినియోగం చేసుకుని సమర్థంగా విధులు నిర్వహించాలని ఓపీఓలను ఆదేశించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఓపీఓలకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధి, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని, ఎటువంటి ఆరోపణలు లేకుండా స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను అతిక్రమించినా, నిర్లక్ష్యం చూపినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీటీ(ఎన్నికలు) టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించండి

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని జనరల్ అబ్జర్వర్ రాజేష్ జోగ్‌పాల్ కోరారు. ప్రత్తిపాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మంగళవారం సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థులతో సమావేశమయ్యారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో వాట్సాప్ గ్రూప్‌ను ఆయన ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తమకు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.